ప్రజాశక్తి
ఆదివారం 11 ఆగస్టు, 2024
5
శ్రీకాకుళం



మంత్రి పరామర్శ

కోటబొమ్మాళి : మండలంలోని చీపుర్లపాడు ఎంపిటిసి వెలమల చిన్నారావు, తాటిపత్తి మాజీ సర్పంచ్ మెండ భాస్కరరావు, దంతకు చెందిన టిడిపి నాయకులు వెలమల కృష్ణారావులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, వెంట పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపిపిలు తర్ర రామకృష్ణ, వెలమట విజయలక్ష్మి, కామేశ్వరరావు ఉన్నారు.


పరామర్శిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు


రణస్థలం రూరల్ : మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా యుటిఎఫ్ పనిచేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు బల్ల చిట్టిబాబు అన్నారు. మండలంలోని చినరాజాంలో యుటిఎఫ్ ఆవిర్భావ స్వర్ణోత్సవం సందర్భంగా పతాకాన్ని మైలపల్లి శ్రీనివాసరావు, ధనుంజయరావులు ఆవిష్కరించారు. అనంతరం యుటిఎఫ్ 50 వసంతల్లో చేపట్టిన ఉద్యమాలు, సాధించిన విజయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు శరత్‌కుమార్, కంచరాన జయరాం, సుందరరావు, ధర్మారావు, సింహాచలం, లోకనాథం, ఉమాచందర్, శ్రీనివాసరావు, మీనాక్షి, హేమసుందరరావు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: యుటిఎఫ్ మండల అధ్యక్షులు డి.రామారావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు డి.కోటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జె.వెంకటేశ్వరి, మండల కోశాధికారి డి.కుమారస్వామి, సిపిఎస్ కన్వీనర్ సిహెచ్ శ్రావణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.కామేశ్వరరావు, ఎల్.గోవిందరావు, కె.శ్రీధర్, ఆర్.భానుచందర్, అనంతలక్ష్మి, జహీనా రాణి బేగం, బి.గణపతి, వై.వెంకటరమణ, టి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం : మండల కేంద్రంలోని యుటిఎఫ్ జెండాను నాయకులు వజ్జ సింహాచలం ఆవిష్కరించారు. అనంతరం పతాకగేయాన్ని ఆలపించారు. కార్యక్రమంలో మండల సహాధ్యక్షులు బాలామణి, జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు పాల్గొన్నారు.

మందస : యుటిఎఫ్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హరిపురం గాంధీ కూడలి వద్ద పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు బి.కుసరాజు, ఎం.బాలకృష్ణ, ఆర్.సోమేశ్వరరావు, వేణుగోపాల్, జగన్మోహనరావు, జె.ఎల్.చక్రధర్, రమణబాబు, గుంట కోదండరావు, గున్న రమేష్ పాల్గొన్నారు.

పలాస : పాఠశాల అభివృద్ధికి అదనంగా గంట సమయం పనిచేయాలని యుటిఎఫ్ జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్.వి.చలం, యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి కంచరాన రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం యుటిఎఫ్ స్వర్ణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ పతాకాన్ని యూటిఎఫ్ గౌరవాధ్యక్షులు జి.మధుసూదనరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇ.ఈశ్వరరావు, ఎస్.వి.రమణ, తమ్మినేని జయరాం, ఎన్.వి.పట్నాయక్, కె.రవీంద్ర, దువ్వాడ జనార్థన, టి.మోహన్, బి.వరప్రసాద్, సంజయ్‌కుమార్, శ్రీనిఆవాస్‌బాబు, పాణిగ్రాహి, జగదీష్, జయప్రద, ఉమ, చంద్ర, పాపారావు, రవికుమార్, రామారావు పాల్గొన్నారు.

టెక్కలి : టెక్కలిలో యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా సహాధ్యక్షులు కురమాన దాలయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పి.గణపతి, తమ్మినేని వైకుంఠరావు, పాలవలస ధర్మారావు, మారం కుమారస్వామి, దొంకాన పాపారావు, రోణంకి విజయ్‌కుమార్, బాడాన నారాయణరావబ్బ, కాపల నారాయణరావు

కంచిలి : స్థానిక సిఐటియు కార్యాలయం యుటిఎఫ్ పతాకాన్ని కార్యక్రమంలో ఐటిడిఎ ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం దుర్గాప్రసాద్ పాడి యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సుదర్శన్ బెహరా, నల్లన రవి, మురళి నాయక్, త్రినాథ్ సాహూ, టి.త్రినాథ్, జాకబ్‌లిమ్మా, రంజిత్ గౌడ్, బుల్లు బెహరా, దివాకర్ గౌడ కైలాస్ భాస్కరరావు పాల్గొన్నారు.


పలాస : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పాతపట్నం : స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి వెంకటరమణ, మండల అధ్యక్షులు ఎల్.ఎన్.కొల్లి, మోహనరావు, గేదెల కవిశ్వరరావు, మద్దిల శంకరరావు, ప్రధానోపాధ్యాయులు వైకుంఠరావు, సింహాచలం, ఎ.దాలయ్య, చిరంజీవి, తారకేశ్వరరావు, మామిడి షణ్ముఖరావు, కుసుమ మాల, సరోజని, దుర్గారావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలో చాపర-వన్ పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ మేరకు పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి అంకడాల లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు కిరోత్ కుంటియా, ఎస్.రామచంద్రరావు, అట్లా రవికుమార్, భాస్కరరావు, టున్నా కుంతియా పాల్గొన్నారు.


టెక్కలి : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దాలయ్య


కంచిలి : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న హెచ్ఎం దుర్గాప్రసాద్‌పాడి


మందస : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు


మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పారిశుధ్య కార్మికుల సేవలు నిరుపమానం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పారిశుధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలు నిరుపమానమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ అన్నారు. నగరంలోని బాపూజీ కళా మందిరంలో ఇఎస్ఐ, జెమ్స్ ఆస్పత్రులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ మేరకు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మాత్రమే కాకుండా అన్ని వేళల్లో డాక్టర్లు, వైద్య సిబ్బందితో పాటు పారిశుధ్య కార్మికులు అందించని సేవలు ఎనలేనివన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు పారిశుధ్య కార్మికులు పాటుపడుతున్నారని కొనియాడారు. వారికి అన్నివేళలా అండగా ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలోనూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ పారిశుధ్య కార్మికులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. నిత్యం అపారిశుధ్య వాతావరణంలో తిరుగుతూ బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా పారిశుధ్య కార్మికులు వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో పారిశుధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి సేవలు అందించారని చెప్పారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై తనకు ఎంతో చిత్తశుద్ధి ఉందని, వారికి ఏ అవసరమైనా తాను చేసేందుకు ముందుంటానని తెలిపారు. ప్రభుత్వ పరంగా పారిశుధ్య కార్మికులకు అందాల్సిన సౌకర్యాలకు తాను బాధ్యత వహిస్తానని స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై బాధ్యతకు ఇఎస్ఐ, జెమ్స్ ఆస్పత్రులు సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేషు, జెమ్స్ ఆస్పత్రి ఆర్ఎంఒ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

గురుకులం విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని కారిగూడా మినీ గురుకులం వద్ద శనివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు కడుపునిండా పెట్టడం లేదని వాపోయారు. విద్యార్థులతో హెచ్‌ఎం అదనపు పనులు చేయిస్తున్నారని అన్నారు. తక్షణమే హెచ్‌ఎం హేమలత సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఎ పిఒ రాహుల్‌కుమార్‌రెడ్డి గురుకులం ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. హెచ్‌ఎంను ఇక్కడ నుంచి పంపించేయాలని, లేకుంటే తమ పిల్లలను గురుకులానికి పంపించమని విద్యార్థుల తల్లిదండ్రులు స్పష్టం చేశారు. దీనిపై పిఒ స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, టిడిపి నాయకులు లోటుగెడ్డ లక్ష్మీనారాయణ ఉన్నారు.


ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న పిఒ రాహుల్ కుమార్


ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

నన్ను అరెస్టు చేసేందుకు కుట్ర

- టిడిపితో కలిసి నా భార్య డ్రామా
- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

తనను అరెస్టు చేసేందుకు టిడిపితో కలిసి తన భార్య వాణి కుట్ర చేస్తోందని వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆరోపించారు. తన ఇంటి గేటు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి తన భార్య వాణి, కుమార్తెలతో పాటు ఐదుగురు వ్యక్తులు హత్యాయత్నానికి ప్రయత్నించారని పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తనకు ప్రాణహాని ఉందని, తనను హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తన పిల్లలకు తనపై వ్యతిరేక భావాలను పెంచి పోషించి రాజకీయ ప్రత్యర్థులతో కలిసి దెబ్బతీయాలని వాణి చూస్తోందన్నారు. తమ 30 ఏళ్ల వైవాహిక జీవితంలో రాజకీయాల కారణంగా తన భార్యతో నిత్యం గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఐదుసార్లు ఓటమి చెందడానికి ప్రధాన కారణం తన భార్య వాణినే అని అన్నారు. ఎన్నికలు వచ్చేసరికి టిక్కెట్ కోసం గొడవలు జరుగుతుండేవన్నారు. మొన్నటి ఎన్నికల ముందు గొడవ పెట్టి మరీ ఆస్తులు తీసుకున్నారని చెప్పారు. రెండేళ్లుగా తాము వేర్వేరుగా ఉంటున్నామని, అప్పుడు అక్కర్లేని భర్త ఈరోజు కావాలని వివాదం సృష్టించడం వెనుక రాజకీయ కోణం ఉందన్నారు. తన ఇంటి చుట్టూ టిడిపి నాయకులు తిరగాల్సిన పనేముందని ప్రశ్నించారు. తనను అరెస్టు చేస్తే రెడ్‌బుక్ రాజకీయం అవుతుందని, అందుకోసం మహిళలను వాడుకుంటున్నారని విమర్శించారు. తాజా ఎన్నికల్లో టిడిపికి వాణి తండ్రి సంపతిరావు రాఘవరావు మద్దతు తెలిపారని చెప్పారు. తన భార్యకు విడాకులు ఇవ్వనున్నానని తెలిపారు. తన ఇద్దరు కుమార్తెల బాధ్యతను తానే తీసుకుంటానన్నారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నఎమ్మెల్సీ శ్రీనివాస్

కొనసాగిన వాణి నిరసన

మండలంలోని అక్కవరంలో దువ్వాడ వాణి, కుమార్తెలు హైందవి, నవీన దువ్వాడ నివాసం వద్ద శనివారం కూడా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ శ్రీనివాస్ వేరే మహిళతో అక్కవరం వద్ద నిర్మించిన ఇంట్లో ఉంటూ తమ గౌరవాన్ని, రాజకీయ జీవితాన్ని మంటగలిపారని మండిపడ్డారు. చాలా రోజుల నుంచి ఓపిక పట్టామన్నారు. తండ్రితో మాట్లాడేందుకే తన కుమార్తెలు ఆయన నివాసానికి వెళ్లారని చెప్పారు.

నేర నియంత్రణకు పటిష్ట చర్యలు

- రాత్రి గస్తీ పక్కాగా అమలు చేయాలి
- ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి


రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - సరుబుజ్జిలి, కొత్తూరు

నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సరుబుజ్జిలి, హిరమండలం, కొత్తూరు పోలీస్‌స్టేషన్లను శనివారం తనిఖీ చేశారు. ఆయా స్టేషన్లలో ముఖ్యమైన కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తుపై ఆరా తీశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. పోలీస్ క్వార్టర్స్ లో మంచినీరు, మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. రాత్రివేళల్లో గస్తీ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పాత నేరస్తులు, అనుమానిత వ్యక్తులు, రౌడీషీటర్లను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమన్ వారెంట్లను అందజేసి, కేసుల విచారణలో భాగంగా సదరు వ్యక్తులను కోర్టులో హాజరుపరచాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బందితో మాట్లాడి కేటాయించిన విధులు, పనితీరు, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలున్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సరుబుజ్జిలి ఎస్ఐ బి.నిహార్, ఎఎస్ఐ చంద్రనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై లోతైన అధ్యయనం అవసరం

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు


మాట్లాడుతున్న విశ్రాంత జెసి రజనీకాంతారావు

శ్రీకాకుళం అర్బన్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన నేర చట్టాలపై లోతైన అధ్యయనం చేశాకనే అమలుపై నిర్ణయం తీసుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. భారతీయ న్యాయ సంహిత, నాగరక సురక్ష సంహిత, సాక్షాధార్ అధినియం, న్యాయ పాలన, న్యాయ విద్య, న్యాయస్థాన రంగాల్లో, న్యాయ నిపుణుల్లో, పార్లమెంటులో లోతైన చర్చ చేయకుండానే తయారు చేశారని చెప్పారు. నగరంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యుల్లేని సమయంలో హడావుడిగా ఈ చట్టాలను ఆమోదించారని చెప్పారు. ఈ చట్టాల్లో ప్రజాస్వామ్య హక్కులకు, వ్యక్తి స్వేచ్ఛకు, ప్రజా పోరాటాలకు ప్రతిబంధకం కానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని సరిచేయకుండా కొత్త చట్టాలను అమలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత తిరోగమన ఆర్థిక విధానాలు, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు సవాళ్లుగా మారాయన్నారు. మరోవైపు మతోన్మాద ధోరణులు తీవ్రతరమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత వాతావరణంలో సంఘటిత ప్రజా ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టాల్లోని అవాంఛనీయ సెక్షన్లను మార్చడం గానీ, పూర్తిగా తొలగించడం గానీ చేయాలని కోరారు. గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు వి.జి.కె మూర్తి సమావేశంలో చర్చలను సమన్వయపరచగా, పి.సుధాకరరావు వందన సమర్పణ చేశారు. సమావేశంలో ఎంపిఆర్ లా కాలేజీ ప్రిన్సిపాల్ కె.మోషి, విశ్రాంత సంయుక్త కలెక్టర్ పి.రజనీకాంతారావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు భవిరి కృష్ణమూర్తి, హ్యూమన్ రైట్స్ ఫోరం నాయకులు కె.వి జగన్నాథరావు, న్యాయవాది బి.మురళీకృష్ణ, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ నాయకులు కె.నాగమణి, సాహితీ స్రవంతి కన్వీనర్ కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- 'వయనాడ్' బాధితులకు రూ.59,650 విరాళం
- సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు

శ్రీకాకుళం: కేరళ రాష్ట్రం వయనాడ్‌లో ప్రకృతి వైపరీత్యం కారణంగా సంభవించిన విపత్తును కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో శనివారం వారు మాట్లాడారు. వయనాడ్ బాధితుల సహాయార్థం సిపిఎం చేపట్టిన విరాళాల సేకరణలో వసూలైన రూ.59,650 నిధిని పంపినట్లు తెలిపారు. వయనాడ్‌లో వరదల కారణంగా నష్టపోయిన వారికి సహాయంగా సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో విరాళాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. వయనాడ్ బాధితులకు ఆర్థిక సహాయం చేసిన వారందరికీ పార్టీ జిల్లా కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

జీవ వైవిధ్యంపై విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు జీవ వైవిధ్య సంరక్షణలో యువత పాత్ర అనే అంశంపై వక్తృత్వ, డిబేట్, షార్ట్‌ఫిల్మ్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో విభాగానికి ఒక్కో పాఠశాల నుంచి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. 12వ తేదీన డివిజన్ స్థాయిలో శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జిల్లాస్థాయిలో 13న శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విజేతలుగా ఎంపికైన వారికి బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కోఆర్డినేటర్ పి.గోవిందరావు ఫోన్ నంబరు 9491808136ను సంప్రదించాలని సూచించారు.

బడిలోనూ రాజకీయాలే..



ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు (ఎస్ఎంసి) పేరుతో ఈనెల 8వ తేదీన జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల సమరాన్ని తలపించింది. సార్వత్రిక ఎన్నికల్లో చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా జరగ్గా, ఎస్ఎంసి ఎన్నికలు అంతకుమించిన స్థాయిలో కొన్నిచోట్ల బాహాబాహీ తలపడడం కనిపించింది. మరికొన్నిచోట్ల ఎన్నికలు వాయిదా పడే పరిస్థితికి దారితీసిందంటే స్కూల్ కమిటీ ఎన్నికల్లో వివాదాల తీవ్రతకు అద్దం పడుతోంది. అన్ని ప్రాంతాల్లో పోలీసు పహారా మధ్య ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితులు వచ్చాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పాఠశాల లక్ష్యాలు, వసతుల కల్పన, ఉపాధ్యాయులకు సహకారం వంటి మంచి లక్ష్యాలతో ఏర్పాటు చేసిన ఎస్ఎంసి ఎన్నికల్లో టిడిపి కూటమి, వైసిపి రాజకీయ ఆధిపత్యం సాధించేందుకు ప్రయత్నించాయి. ఎస్ఎంసి ఎన్నికలతో రాజకీయ పార్టీలకు సంబంధం లేకపోయినా రాజకీయ రంగు పులిమేందుకు ప్రయత్నించాయి. తమ పార్టీ సానుభూతిపరులు మాత్రమే చైర్మన్లుగా ఎన్నిక కావాలనే పట్టుదలను ప్రదర్శించాయి. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి వారు నిలబెట్టిన వ్యక్తులను సభ్యులుగా, చైర్మన్లుగా ఎన్నుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు నిర్వహించిన ఈనెల ఎనిమిదో తేదీన చాలాచోట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎన్నికల నిర్వహణకు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమైన సమయం నుంచే వాతావరణం వేడెక్కింది.

ఎస్ఎంసి ఎన్నికల్లో కొన్ని ప్రాంతాల్లో టిడిపి, వైసిపి సానుభూతిపరులు పోటీ పడగా, మరికొన్ని చోట్ల టిడిపి, జనసేన తలపడ్డాయి. కొన్ని స్కూళ్లలో టిడిపిలోని రెండు గ్రూపులూ పోటీ పడ్డాయి. ఈక్రమంలో అనేకచోట్ల కొట్లాటలు, వివాదాలు చోటుచేసుకున్నాయి. పొందూరు మండలం నందివాడలో ఎన్నికలు పూర్తయిన తర్వాత టిడిపిలోని రెండు గ్రూపులు కర్రలతో కొట్లాటకు దిగారు. కాశీబుగ్గ పెంటవీధి పాఠశాలలో రెండోసారి కౌంటింగ్ చేసిన తర్వాత ఓట్లలో తేడా ఉండడంతో ఓడిన వారు నిరసనకు దిగారు. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ ఆందోళన చేపట్టారు.

ఇలా చెప్పుకుంటే అనేక దృష్టాంతాలు ఉన్నాయి. ఎస్ఎంసి ఎన్నికలకు తమ మద్దతుదారులైన తల్లిదండ్రులు రాలేదని గుర్తించిన టిడిపి సానుభూతిపరులు వాయిదా వేసేందుకు రకరకాల ఎత్తుగడలు వేశారు. కోటబొమ్మాళి మండలం దంత ప్రాథమికోన్నత పాఠశాలలో తమ పార్టీ సానుభూతిపరునికి అధిక శాతం మంది మద్దతు పలకడంతో టిడిపి సానుభూతిపరులు ప్రధానోపాధ్యాయునిపై ఒత్తిడి తెచ్చి వాయిదా వేయించారంటూ వైసిపి నాయకులు ఆరోపించడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. మొత్తమ్మీద రకరకాల రాజకీయ కారణాలతో 107 పాఠశాల్లో ఎన్నికలు వాయిదా పడడం గమనార్హం.

స్కూల్ కమిటీ ఎన్నికల్లో చోటుచేసుకున్న ఘటనలు వెగటు పుట్టిస్తున్నాయి. చక్కని ప్రశాంత వాతావరణం ఉన్న పాఠశాల వాతావరణాన్ని దెబ్బతీయడంతో టిడిపి కూటమి, వైసిపి నాయకులు పోటీ పడ్డారు. కల్మషం ఎరుగని విద్యార్థుల ఎదుట కొట్లాటలు, దౌర్జన్యాలకు దిగారు. ఎన్నికల తర్వాత కూడా తన్నుకున్నారు. కొన్నిచోట్ల ఆందోళనలకు సైతం దిగారు. ఇటువంటి ఘటనలు భావితరానికి ఏం సందేశం ఇవ్వనున్నాయనేది ఏ ఒక్క రాజకీయ నాయకుడూ ఆలోచించలేకపోవడం విచారకరం. అంతా కలిసి సమిష్టి నిర్ణయంతో ఏకగ్రీవం చేసుకోవాల్సింది పోయి ఆధిపత్యం కోసం పరితపించారు. దీని ఫలితం చిన్నారుల మనసులపై పడే ప్రమాదం లేకపోలేదు. మా నాన్న గెలిచాడు.. మీ నాన్న ఓడిపోయాడంటూ ఇతర విద్యార్థుల మధ్య గేలి చేస్తే ఆ చిన్నారుల మధ్య ఇప్పట్నుంచే రాగద్వేషాలకు బీజం వేసినట్లు. పార్టీపరంగా పోటీ పడడానికి నాయకులకు అనేక అవకాశాలు ఉన్నాయి. పంచాయతీలు, స్థానిక ఎన్నికలు, నీటి సంఘం, వ్యవసాయ పరపతి సంఘాలు వంటి వాటికి రాబోయే రోజుల్లో ఎన్నికలు జరిగే అవకాశమున్న నేపథ్యంలో బడిలో రాజకీయాలు అవసరమా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వీటికి టిడిపి కూటమి, వైసిపి నాయకులే సమాధానం చెప్పాలి మరి.

సుబ్బపేటలో డెంగీ జ్వర పీడితులు

- డెంగీ లక్షణాలతో ఐదుగురు రిమ్స్‌కు తరలింపు
- జ్వరాల బారిన పలువురు
- ఆందోళనలో గ్రామస్తులు
- గ్రామంలో గాడి తప్పిన పారిశుధ్యం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని ఇసకల పాలెం పంచాయతీ పరిధిలోని సుబ్బపేటలో డెంగీ జ్వరాల బారిన పడిన బాధితులు గ్రామంలో ఒక్కొక్కరు బయటకు వస్తుండడంతో గ్రామంలో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో ఐదుగురు డెంగీ వ్యాధితో చికిత్స పొందుతుండగా మరి కొంతమంది విష జ్వరాలతో బాధపడుతున్నట్లు పలువురు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో పైల సూర్యంకు డెంగీ నిర్ధారణ కావడంతో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. యారబాటి గాయత్రి, పోలిపల్లి చిన్నమ్మడు, యారబాటి నాగేశ్వరరావు డెంగీ లక్షణాలతో బాధ పడుతుండడంతో శనివారం వైద్యాధికారులు మెరుగైన చికిత్స కోసం సర్వజన ఆస్పత్రికి తరలించారు. సురవరపు స్వరంతో పాటు మరో పదిమంది వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

లోపించిన పారిశుధ్యం

గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో దోమలు విజృంభిస్తున్నాయని దీంతో డెంగీ జ్వరాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ వారోత్సవాలను జిల్లా అధికారులు ఆర్భాటంగా నిర్వహిస్తున్నప్పటికీ మండలస్థాయిలో అధికారులు తూతూ మంత్రంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ మొద్దునిద్ర వీడడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. సుబ్బపేటలో పారిశుధ్య లోపం, అధికారుల నిర్వహణ తీరుతో గ్రామస్తుల పాలిట శాపంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యం లోపించడం వలనే అంటువ్యాధులు ప్రబలి విజృంభిస్తున్నాయని, మురుగునీరు రహదారులపై రోజుల తరబడి నిల్వ ఉండడం, మంచినీటి కొళాయిల వద్ద పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగడంతో ఈగలు, దోమలు చేరి వ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు. అలాగే ప్రాథమిక పాఠశాల ఆవరణలో పారిశుధ్య విలయతాండం చేస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో ఒకేసారి ఐదుగురికి డెంగీ జ్వరాలు రావడంతో పాటు మరికొంత మంది విషజ్వరాల బారిన పడడంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారని వాపోతున్నారు.



రహదారిపై నిలిచిన మురుగునీరు



మంచినీటి కుళాయి చుట్టూ మురుగునీరు, పిచ్చి మొక్కలు



రిమ్స్‌లో చికిత్స పొందుతున్న సూర్యం




'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అశోక్

ఎమ్మెల్యే జన్మదిన ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి- సోంపేట

ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బెందాళం అశోక్ జన్మదినం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కవిటిలోని టిడిపి కార్యాలయం వద్ద పలాస డిఎ జి.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ప్రజాశక్తి ముద్రించిన ప్రత్యేక అనుబంధ సంచికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి అక్షరం - ప్రజల పక్షం అనే సిద్ధాంతంతో ముందుకు వెళుతున్న ప్రజాశక్తి దినపత్రికకు మీడియా రంగంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. కార్యక్రమంలో సోంపేట విలేకరి ఆర్.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పొందాల కృష్ణారావు, సీపాన వెంకటరమణ, బెందాళం రమేష్ పాల్గొన్నారు.



విద్యార్థి విద్యా సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆశ్రమ పాఠశాల సందర్శన

ప్రజాశక్తి- పాతపట్నం

మండలంలోని లాబరలో ఉన్న ఆశ్రమ పాఠశాలను శుక్రవారం రాత్రి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఎ పిఒ రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. మౌలిక సదుపాయాలపై భోజనం వసతిపై ఆరా తీసి విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. వార్డెన్‌తో మాట్లాడి విద్యార్థుల భోజనం విషయంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మంచి ఆహారాన్ని వండి పెట్టాలని తెలిపారు. విద్యార్థుల బాగోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు.



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్యే శంకర్

నాణ్యమైన డిజైన్లు 'పిఎంజె' సొంతం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అత్యుత్తమ, నాణ్యమైన డిజైన్‌లు పిఎంజె సొంతమని, ఎగ్జిబిషన్‌లో ఆభరణాలు సంపన్నమైన, సాంప్రదాయ శైలిలో ఉన్నాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నాగావళి హోటల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పిఎంజె జ్యూయలరీ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించి మాట్లాడుతూ ఇంత పెద్దఎత్తున ఆభరణాల ప్రదర్శన చేయడం అభినంద నీయమన్నారు. వివాహాల సీజన్ కొనసాగుతున్నందున, విస్తృత శ్రేణి డిజైన్‌ల ఆభరణాలను కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల ప్రియులకు ఎగ్జిబిషన్ గొప్ప అవకాశంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పిఎంజె యాజమాన్యం ఎమ్మెల్యే శంకర్‌ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ, క్రీడా ప్రాధికారిక సంస్థ, పర్యాటక శాఖ, నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా హర్‌ఘర్ తిరంగ్ ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. నగరంలోని ఏడురోడ్ల జంక్షన్ నుంచి కోడిరామ్మూర్తి స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతకు స్వాతంత్రోద్యమం ప్రాముఖ్యతను తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమంలో ఎందరో మహనీయులు త్యాగం చేశారని, వారి చరిత్రను నేటి తరానికి తెలియజెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు, డిఎస్‌డిఒ శ్రీధర్, పర్యాటకశాఖ అధికారి ఎన్.నారాయణరావు, నెహ్రూ యువకేంద్ర సమన్వయకర్త వెంకట్ ఉజ్వల్, సన్యాసిరావు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిఐ వాయునందన్ దివాకర్

మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

ఆమదాలవలస: మాదకద్రవ్యాలతో యువత భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సిఐ వాయు నందన్ దివాకర్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని తాళ్లవలస వద్ద కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాన్ని కోల్పోవద్దన్నారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.వెంకటేష్, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆమదాలవలస: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) ప్రజలకు సూచించారు. శనివారం పట్టణ పరిధిలో తిమ్మాపురంలో ప్రజలకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు పొదుపు ప్రాముఖ్యతను తెలుసుకొని పొదుపు చేయాలన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని ఎవరైనా ఫోన్ చేసి ఎటిఎం పిన్, బ్యాంకు అకౌంటు వివరాలను అడిగితే చెప్పవద్దని సూచించారు. నగదు రహిత లావాదేవీలను కొనసాగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్మన్ టోల్ ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిఒ మెట్ట అమ్మినాయుడు, ఆర్‌పిలు రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌తో మానసికోల్లాసం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

స్విమ్మింగ్ చేయడం ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతినగర్ కాలనీ స్విమ్మింగ్ పూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే స్విమ్మింగ్ జిల్లాస్థాయి పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్ అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, యువకులు, మధ్య వయస్కులు ఈత కొట్టడాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ఈత వలన శరీరంలో అన్ని భాగాలకు వ్యాయామం లభిస్తుందని, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేందుకు స్విమ్మింగ్ అవసరమన్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో పోటీల నిర్వహణకు కావాల్సిన సహాయ సహకారాలు తనవంతు ఎప్పుడూ ఉంటుందన్నారు. పోటీల్లో వివిధ విభాగాల క్రీడాకారులు ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రైల్, బట్టర్ ఫ్లై, బెస్ట్ స్ట్రోక్ తదితర విభాగాల్లో పోటీపడ్డారు. కార్యక్రమంలో స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఎన్.ఎస్.వి.ప్రసాద్, డిఎస్‌డిఒ శ్రీధర్, లైన్స్‌క్లబ్ అరసవల్లి అధ్యక్షులు వావిలపల్లి జగన్నాథ నాయుడు, స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ని సూర్యారావు, సెక్రటరీ ఝాన్సీ, అందవరపు సంతోష్, చక్రవర్తి, కోచ్ కాంతారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

ముగిసిన శిక్షణా తరగతులు



పోలాకి : పాల్గొన్న సర్పంచ్‌లు, కార్యదర్శులు

ప్రజాశక్తి- పోలాకి

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఉషశ్రీ అధ్యక్షతన మూడు రోజుల పాటు నిర్వహించిన సర్పంచ్‌లకు, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, వీధి దీపాల నిర్వహణ, చెత్త నుంచి సందద తయారీ, వర్మీకంపోస్టు తయారీ విధానం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇఒపిఆర్‌డి పద్మావతి, సూపరింటెండెంట్ సూర్యప్రకాశరావు, దేవరాజు, నాగరాజు పాల్గొన్నారు.

పలాస : గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ శనివారంతో ముగిసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న 14, 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాలు అభివృద్ధి చేయాలన్నారు. సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ అనురాధ, సర్పంచ్‌లు శాసనపురి తిరుమల, కొర్ల సంతోష్ కుమార్, వామాక్షి, కొర్ల శిరీష, రాజేశ్వరి పాల్గొన్నారు.

మెళియాపుట్టి : ప్రణాళికలతోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ఎంపిడిఒ తిరుపతి పట్నాయక్ అన్నారు. మండల పరిషత్‌తో నిర్వహించిన శిక్షణా తరగతులు ముగిశాయి. కార్యదర్శి అప్పారావు పాల్గొన్నారు.

రణస్థలం: గ్రామాల్లో పారిశుధ్యంపై సర్పంచ్‌లు, కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపిడిఒ ఆర్.వి.రమణమూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ముగింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ అధికారి ప్రభాకరరావు, ఎఒ ధనుంజయరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస : మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచ్‌లు, కార్యదర్శుల శిక్షణా ముగింపు కార్యక్రమం ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి దుంపల గోవిందరావు, సర్పంచ్‌లు నూక రాజు, బొడ్డేపల్లి గౌరీపతిరావు, మొండేటి కూర్మారావు, చిన్నారావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: మండలంలో 21 మంది పంచాయతీ సర్పంచ్‌లు ఉండగా కేవలం రావివలస సర్పంచ్ మాత్రమే శిక్షణకు హాజరు కావడం గమనార్హం. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేశారు. ఈ మూడు రోజులపాటు కనీసం పదిమంది సర్పంచులు కూడా శిక్షణకు హాజరైన దాఖలాలు లేవు.



మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

డిఎస్‌సి ఉచిత మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి- నరసన్నపేట

డిఎస్‌సి రాసే అర్హత ఉండి... ఏడాదికి రూ.లక్ష ఆదాయం కలిగి ఉన్న విద్యార్థులు వివరాలు సేకరించానని, అందులో 170 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని కోమర్తికి చెందిన కొల్లి రాంబాబు సహకారంతో శనివారం డిఎస్‌పి ఫ్రీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.3 లోలు విలువ పుస్తకాలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. డిఎస్‌సి అభ్యర్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చఆర్జి బలగ ప్రవీణ్‌కుమార్, టిడిపి నాయకులు చంద్రశేఖర్, శిమ్మ జగన్నాథం, సూర్యనారాయణ, చిట్టిబాబు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ

ఇచ్ఛాపురం : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 'సామాజిక మహా శిల్పంపై' టిడిపి కూటమి ప్రభుత్వ దాడిని, రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా, ప్రజాస్వామ్య ఖూనీగా భావిస్తూ వైసిపి వైసిపి నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శనివారం సాయంత్రం బస్టాండ్ కూడలి వద్ద కొవ్వొత్తులు చేతబట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు లాభాల స్వర్ణమణి, భారతీ దివ్య, సీడాప్ మాజీ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, వైసిపి నాయకులు రాజశేఖరరెడ్డి, ప్రేమ్‌కుమార్, పిలకా విజయ్, నర్తు వరప్రసాద్, జోగారావు, జగన్, రాంజీ పాల్గొన్నారు.

సూర్య కిరణాలతో దోమపోటు నివారణ

రణస్థలం రూరల్ : వరి వరుస పద్ధతుల వేయడం వల్ల తూర్పు నుంచి పడమరకు సూర్యరశ్మి కిరణాలు తగిలి దోమపోటు నివారణకు తోడ్పడి, పురుగులు, తెగుళ్ల నివారణకు ఉపయోగ పడుతుందని ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌ఛార్జి గంట్యాడ. ఏసుబాబు రైతులకు సుచించారు. మండలంలోని ఎర్రవరంలో శనివారం వరి వరుస పద్ధతి వేశారు. ప్రతి రైతు వరుస పద్ధతిలో కాకుండా కాలిబాటలు కూడా తీసుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కషాయాలు, ద్రావణాలు, లింగాకర్షణ బుట్టలు, సరిహద్దు పంటలు, పరుగు తెగుళ్లను పూర్తిగా అరికట్ట వచ్చన్నారు. ఐసిఆర్‌పి జనార్ధనరావు, రైతులు పాల్గొన్నారు.



వరుస క్రమంలో నాట్లు వేస్తున్న రైతులు

వంశధార కాలువపై రైతుల వంటావార్పు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

వంశధార నీటి కోసం సీతాపురం రైతులు కాలువపై పడిగాపులు పడుతున్నారు. మూడు రోజులుగా కొండవూరు కాలువ గట్టు రైతులు వంటా వార్పు చేసుకుని మరీ నీటి కోసం కాపలా కాస్తున్నారు. సీతాపురం ఎర్ర చెరువులోకి వంశధార నీరు వస్తుంది. అయితే ఎగువ భాగంలో రైతులు సాగునీటికి ఆటంకం కలిగిస్తున్నారు. వంశధార 60 ఆర్ఎల్ నుంచి 5 ఎల్ బెండి ఛానల్ ద్వారా ఎర్ర చెరువులోకి చేరాలి. సుమారు ఆరు కిలోమీటర్ల దూరం బెండికొండను ఆనించి నీరొస్తుంది. కాలువపై పగలు, రాత్రి వంటవార్పు చేసుకుంటూ రైతులు కాపలా ఉంటున్నారు. వంశధార ఎఇ తమ్మినాన రాజశేఖర్ కాలువపై పర్యవేక్షణ చేస్తూ చెరువు నిండిన వరకు అడ్డంకులు కలిగించవద్దని ఎగువ భాగంలోని రైతులకు నచ్చచెబుతున్నారు. గత ఐదేళ్లుగా గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా నీరు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంశధార నీటి విషయమే రైతులు పూర్తిగా మరిచిపోయారు. ఐదేళ్లుగా సాగునీరు రాక విసుగు చెందిన రైతులు కాలువ గట్టుపై ఉత్సాహంగా తిరుగుతూ కాపలా ఉంటున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తమ్మినాన ఢిల్లీరావు, ఎంపిటిసి మాజీ సభ్యులు టి.అప్పారావు, రైతులు బమ్మిడి రాజారావు, హనుమంతు అప్పలస్వామి, దుంపల తిరుపతిరావు, యదళ్ల కాళిదాసు, టి.రామారావు, తమ్మినాన తారకేశ్వరరావు, నందయ్య పాల్గొన్నారు.



వంటా, వార్పు చేస్తున్న రైతులు

వైద్య శిబిరానికి స్పందన



సోంపేట : రక్తదానం చేస్తున్న అభిమానులు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఎమ్మెల్యే బెందాళం అశోక్ జన్మదిన సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలి వద్ద శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. టిడిపి నాయకులు కాళ్ల దిలీప్‌కుమార్ యాదవ్, పత్రీ తవిటయ్య, నందిక జాని ఆధ్వర్యాన రాగోలు జెమ్స్ సౌజన్యంతో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరంలో 22 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. 300 మందికి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలునిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాళ్ల జయదేవ్, సాలీనా ఢిల్లీ, నందిక జాని, మెరుగు సూర్యనారాయణరెడ్డి, లోపింటి పద్మనాభం, సాడి సహదేవరెడ్డి పాల్గొన్నారు.

అలాగే ఎమ్మెల్యే అభిమాని, టిడిపి నాయకులు రెయ్యి జానికీరావు ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. ఉదయన్నే ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇంటికీ వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అనాథాశ్రమంలో చిన్నారులకు అన్నదానం చేశారు. సీతయ్య ఫౌండేషన్ సభ్యులు చిన్నారులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ధనుంజయ్, ఎన్.వెంకటరెడ్డి, యు.కృష్ణారావు పాల్గొన్నారు.

సోంపేట : ఎమ్మెల్యే అశోక్ జన్మదినం పురస్కరించుకొని గాంధీ మండపం వద్ద టిడిపి నాయకులు చేపట్టిన రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. రాగోలు జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. అలాగే 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం బెజ్జో ప్రదీప్, రెల్ల శ్రీనులను పట్టణ టిడిపి నాయకులు సత్కరించారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం : వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

నైపుణ్యాభివృద్ధి ద్వారా అవకాశాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రజలకు వైద్యసేవలు మరింత వేగంగా అందించడానికి వీలుగా వ్యాధుల నివారణ, నిర్ధారణ, చికిత్స ప్రాథమిక సూత్రంగా భావించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి ద్వారా అవకాశాలను భవిష్యత్ సంసిద్ధతను పొందేందుకు, వైద్య రంగాల్లో ఆవిష్కరణ, ఇంక్యుబేషన్, పరిశోధన, వ్యవస్థాపకతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో సెంటర్ ఫర్ అప్లైడ్ సైన్సెస్ (బయోటెక్నాలజీ విభాగం) ఈ విద్యా సంవత్సరం 2024-25 నుంచి 2 ఏళ్ల, ఎంఎస్‌సి మెడికల్ బయో టెక్నాలజీ ప్రోగ్రామ్‌ను అందుబాటులోకి తెచ్చారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు మాట్లాడుతూ మెడికల్ బయోటెక్నాలజీ ప్రోగ్రామ్‌ను సమర్థవంతంగా నిర్వహించి అప్లైడ్ సైన్సెస్ విభాగం, విశాఖ జిల్లా మెడ్ టెక్ జోన్‌లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అప్లైడ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రదీప్, అధ్యాపకులు డాక్టర్ ఆర్.హరిత, పి.సుధారాణి ప్రోగ్రాం నిర్వహణపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.



మొక్కలు నాటుతున్న సూర్యనారాయణ

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి- పలాస

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, అందుకు ప్రతిఒక్కరూ మొక్కలు తప్పనిసరిగా నాటాలని టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఉదయపురం, ఉల్లాసపేట, భద్రమ్మ పార్కులో పలాస లయన్స్ క్లబ్ క్యాజు ల్యాండ్ వనిత ఆధ్వర్యాన శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని, మానవాళికి ప్రాణవాయువు లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు తర్లాన శ్వేతకుమారి, మల్లా సంతోషి, తూముల గాయత్రి, మల్లా జయశ్రీ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలిహుండం పంచాయతీ వేణు గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఈ నెల 11న ఉదయం 9 గంటల నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కొంక్యాన మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్, లేప్రోస్కొపిక్ వైద్య నిపుణులు, మెడికవర్ ఎండి డాక్టర్ దానేటి శ్రీధర్ ప్రారంభిస్తారన్నారు. శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ శిష్టు మనోజ్‌కుమార్, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కొంక్యాన మాధురి, ఎముకలు, కీళ్లవ్యాధి నిపుణులు డాక్టర్ దొంతం ఆదిత్య, డాక్టర్ కాలెపు సంగీతవాణి, వైద్యనిపుణులు డాక్టర్ దొంతం ప్రియాంక వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న ఎస్ఐ స్వామినాయుడు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి- లావేరు

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ సిహెచ్ స్వామినాయుడు హెచ్చరించారు. శనివారం మండలంలోని జాతీయ రహదారి అధపాక కూడలిలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురి వాహనాల రికార్డులు తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా లేనివారికి అపరాధ రుసం విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ తదితర ధ్రువపత్రాలు ఉండాలని, తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్ ధరించాలన్నారు. ఆటోలు పరిమితిమించి ప్రయాణికులను ఎక్కించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో హెచ్‌సి రామారావు సిబ్బంది వున్నారు.

12న వర్క్‌షాప్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జాతీయ అంతరిక్ష దినోత్సవం-2024ను పురస్కరించుకుని ఈ నెల 12న అంబేద్కర్ ఆడిటోరియంలో వర్క్‌షాపు, ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ తెలిపారు. గతేడాది ఆగస్టు 23న చంద్రయాన్ మిషన్-3 విజయానికి గుర్తుగా, విక్రమ్ ల్యాండర్ మృదువైన ల్యాండింగ్, ప్రగ్యాన్ రోవర్ విస్తరణ సందర్భంగా ప్రభుత్వం ఆగస్టు 23ను జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించిందన్నారు. చంద్ర మండలం ఉపరితలంపై అడుగుపెట్టి నాల్గవ స్థానంలో నిలవడంతో పాటు దక్షిణ ధృవంలో దిగిన మొదటి దేశంగా స్పేస్ ఫెయిరింగ్ దేశాల్లో నిలిచిందన్నారు. అందులో భాగంగా దేశంలోని యువతను స్పేస్ సైన్స్ దాని అప్లికేషన్ల వైపు నిమగ్నమవ్వాలన్నారు. కార్యక్రమంలో కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువతి

రక్తదాన శిబిరానికి స్పందన

పొందూరు: పట్టణంలో భగత్ సింగ్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, జన సైనికుడు గొర్రె వసంత కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన 50 మంది జనసైనికులు, యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కాళ్లకూరి శాంతారావు, మండల టిడిపి అధ్యక్షులు రామ్మోహన్, పట్టణ అధ్యక్షులు శ్రీరంగనాయకులు, జిల్లా రెడ్‌క్రాస్ బ్లడ్ మోటివేటర్స్ చైతన్య, పవన్, జగదీష్, సుజాత, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, పొందూరు రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు రాజేష్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలు పరిరక్షించాలి

పోలాకి : నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకూడదని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. మండలంలోని కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో శనివారం నరసన్నపేట సిఐగా బాధ్యతలు స్వీకరించిన జెర్రిపోతుల శ్రీనివాసరావు శనివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలన్నారు.



మొక్కను అందజేస్తున్న సిఐ శ్రీనివాసరావు